REGD. NO. M. 3152

26-6-53 శుక్రవారం

ESTD: 1930
# జమీన్ రైతు
THE ZAMIN RYOT. NELLORE.
2 అణాలు

| సంపుటి 25 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 26 |
|---|---|---|

## శాసనసభకు పాతస్పీకర్!

1937 కాంగ్రెస్ మంత్రివర్గం రోజులలో మద్రాసు శాసనసభ స్పీకర్గా వుండిన శ్రీ బులుసు సాంబమూర్తిగారు, రామచంద్రపురం నియోజకవర్గం నుండి ప్రజాసోషలిస్టు అభ్యర్థిగా ఎన్నిక కాబోతున్నారు. కాంగ్రెస్ ఈ స్థానానికి పోటీ పెట్టడం లేదుకాబట్టి, యీయన తప్పక ఎన్నిక కాగలరు. మంత్రివర్గ నిర్మాణంలో ప్రజాసోషలిస్టుపార్టీ, కాంగ్రెస్ సహకార సందర్భంలో, అనుభవమున్న ఈ రాజకీయ మహర్షి ఆంధ్ర శాసనసభ స్పీకరవుతాడేమో!

# బళ్ళారిని కబళించిన మైసూరు, తుంగభద్ర ప్రాజెక్టును దిగమ్రింగుటకు ప్రయత్నిస్తున్నది!

ఇంతవరకు మనం రాజధాని వివాదం, మంత్రివర్గనిర్మాణం విషయంలో చర్చలు జరుపుతుంటూవున్నాం. కాని రాయలసీమ అభివృద్ధికి కలపెట్టబడ్డ తుంగభద్ర ప్రాజెక్టును, బళ్ళారిజిల్లాలోని ఏడు తాలూకాలు మైసూరులో చేరడంతో, పెద్దప్రమాదం ఏర్పడింది. బళ్ళారిని కబళించిన మైసూరు, తుంగభద్ర ప్రాజెక్టునుకూడా దిగమ్రింగజూస్తున్నది.

ఈ ప్రాజెక్టు బళ్ళారిజిల్లాలో కన్నడప్రాంతమైన హొస్పేట తాలూకాలో వున్నది. ఆ తాలూకా క్రొత్తగా మైసూరులో చేరటంకి ఆ ప్రభుత్వం ఆకస్మికంగా అత్యంత శ్రద్ధాసక్తులను ప్రదర్శిస్తున్నది.

ఈ ప్రాజెక్టుపై మద్రాసు ప్రభుత్వం యిప్పటికే దాదాపు పదిహేడుకోట్ల రూపాయలు ఖర్చుపెట్టింది. ఈ ప్రాజెక్టు ప్రథమదశ పూర్తిఅయి, రేపు 1 తేదీనుండి పొలములకు నీరు యివ్వబోతున్నారు. ఇందు ఆంధ్ర ప్రాంతంలో 1,60,996 ఎకరాలు, కన్నడ ప్రాంతంలో 1,33,123 ఎకరాలు సాగుబడులోకి రానున్నది. ప్రాజెక్టు పూర్తి అయినప్పుడు మాత్రమే ఆంధ్రప్రాంతానికి, ఒక భాగం మాత్రం మైసూరు ప్రాంతానికి సాగుదల కలిగిస్తుంది. అంటే ప్రాజెక్టులో అధిభాగం ఆంధ్రప్రాంతానికి ఉపకరించగలదన్నమాట.

కాని ముందు నిర్ణయించిన ప్రకారం ఏర్పాట్లు ఎలావున్నా, ప్రాజెక్టు నిర్మాణం కన్నడభాగంపై జరుగుతుండడంవల్ల, రాయలసీమ నోటికాడ్కి, దాని ఫలితాన్ని ఎక్కువభాగం తాను పొందుటకు మైసూరు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

అసలు యీ ప్రాజెక్టు మొదట మద్రాసు, హైదరాబాద్ ప్రభుత్వాలకు చెందినది. మధ్యలో మూడవభాగస్తుడు కన్నడప్రాంతంలో నిక్కిచచ్చింది. వారుభావించినట్లు తుంగభద్ర తగాదారాకుండుటకు బళ్ళారిజిల్లాను ఆంధ్రరాష్ట్రంలో చేర్చివుండినా బాగుండేది.

ఈ ప్రాజెక్టుకు సంబంధించి యిదివరలో ఢిల్లీలో మద్రాసు, మైసూరు, కేంద్రస్థానిక ప్రభుత్వ మధ్య సంప్రదింపులు జరిగాయి. ప్రాజెక్టు పూర్తయ్యేవరకు ముందు నిర్ణయించుకున్న విధంగా జరిగిపోవాలని ఆ సమావేశంలో ఒక అభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది.

దీనికి సంబంధించి చర్చించుటకు 25 తేదీన బెంగుళూరులో ఒక సమావేశం జరుగుతున్నది. ఇందులో ఏదో ఒక నిర్ణయం జరుగగలదు.

ఆంధ్రోద్యమ విచారణ సమయంలో ఆంధ్రదేశంలోని అన్నిపార్టీలు తుంగభద్ర ప్రాజెక్టు నిర్వహణకు కేంద్ర అధికారంలో ఒక ప్రత్యేక కమిటీని నియమించాలని సూచించినవి. అలాటి ఏర్పాటేదైనా జరుగకుండా, బళ్ళారి విషయంలో జరిగిన నిర్ణయమే దీనిపట్లకూడా జరిగేట్టయితే దాన్ని ఆంధ్రులు ప్రతిఘటించగలరు.

అసలు ఈ సమావేశాలలో ఆంధ్రుల తరఫున మద్రాసు ప్రభుత్వం పాల్గొంటున్నది. నదీజలాల వినియోగం విషయంలో నిన్న

### ఆంధ్ర రాజకీయాలు

★

[ మా రాజకీయపరిశీలకుడు ]

మొన్నటివరకు తమిళులతో తగాదాపడ్డ మనం యిప్పుడు మైసూరుతో పోట్లాడవలసి వస్తున్నది. మనం యిప్పటివరకు తగాదాపడ్డ తమిళులే యిప్పుడు మన పాక్షికులై కృషిచేయవలసి వస్తుందన్నమాట! ఈ విషయంలో ఆంధ్రప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏదైనా నిర్ణయం జరగడం సులభంగావుంటుంది. అలా కాకుండా తొందరపడి ఆంధ్రుల కార్యయం జరుగగల ఏదైనా నిర్ణయించేస్తే, అది ఆయా జరగడం దుష్పాధ్య మవుతుంది. అయితే కేంద్రప్రభుత్వం మాత్రం ఆంధ్రుల తరఫున మద్రాసు ప్రభుత్వం వెలిబుచ్చిన వాదంపట్ల సానుభూతి చూపినట్లు తెలుస్తున్నది.

ఆంధ్రప్రజలు, నాయకులు, పత్రికలుకూడా అనవసర వివాదాలుమాని, ఆంధ్రరాష్ట్రాన్ని అధికంగా అభివృద్ధి కరమగల యిలాంటి సమస్యల విషయంలో ఎక్కువశ్రద్ధ చూపవలసి వుంటుంది.

※

### విజయవాడ ఛైర్మన్


కర్నూలు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, ప్రకాశంపంతులుగారి కోరడికి నివసనగా, ఆ పత్రికలో, ఆకెడీలో ఛైర్మన్ పదవికి రాజీనామా యిచ్చేస్తున్నానన్నారు విజయవాడ ఛైర్మన్ దాక్టరు చలపతిరావు. కాని పుత్రం తర్వాత, రాజధాని రాజకీయ వాతావరణం చల్లబడ్డ తర్వాత, నింపాదిగా ఆలోచించుకొని చలపతిరావుగారు తన 'బెదిరింపు రాజీనామా' ప్రసక్తి విరమించుకున్నారు. అయినా ఎక్కడో అంటున్నారుగాని, ప్రజాపార్టీవారు పూరుకుంటారా? తక్షణం రాజీనామా యివ్వమని

● కొరత ఆఖరుపేజీలో

## డాక్టర్ శ్యాంప్రసాద్ అస్తమయం

### పండితుడు, విద్యావేత్త, రాజకీయనాయకుడు

### ప్రభుత్వ నిర్బంధంలో కాశ్మీర్లో కనుమూత



పండితుడు, విద్యావేత్త, రాజకీయ నాయకుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ కాశ్మీర్ ప్రభుత్వ నిర్బంధంలో ఉండగా 22వ తేది రాత్రి 3.40 గంటలకు హృదయ సంచలనమాగి అస్తమించారు.

జమ్మూ కాశ్మీర్, మినహాయింపులు లేకుండా భారత రాజ్యాంగాన్ని ఆమోదించి, భారత రిపబ్లిక్లో ఇతర రాష్ట్రాలవలె చేరిపోవాలని జమ్మూ ప్రజాపరిషత్ ఉద్యమం సాగించగా ఆ ఉద్యమాన్ని అణిచేయకుండ భారత దేశమంతటా వ్యాపింపజేస్తున్నందునా అనుమతి పత్రాలు లేకుండా జమ్మూ కాశ్మీరులో ఎవ్వరూ ప్రవేశించరాదని కాశ్మీర్ ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సు నిబంధనలను ధిక్కరిస్తూ మే 11 వ తేది శ్యాంప్రసాద్ ముఖర్జీ మరికొందరితో కలసి జమ్మూలో ప్రవేశించినందుకు డిటైన్ చేయబడియుండిన విషయం పాఠకులకు తెలిసియేవుంది. అప్పటినుండి అస్తమించేవరకు డాక్టరు ముఖర్జీ జైలులోనే వుండినారు.

22 తేదికి పూర్వం మే 10-12 రోజులుగా జ్వరంతో బాధపడుతూ 3 రోజులనుండి అస్వస్థతగా ప్లూరసీవ్యాధి (ఊపిరితిత్తులలో కఫం చేసుకుపోవడం), గుండె వ్యాధికి గురై నొప్పితోను, జ్వరంతోను బాధపడుచుండినారు. 22 వ తేది ఉదయం గుండెనొప్పి కలగడం, రక్తపుపోటు పడిపోవడం, బలహీనపడ్డం జరిగింది. వెంటనే డాక్టర్లు చికిత్స చేయుచుండగా రాత్రివరకు పరిస్థితి కుదుటపడి,

● కొరత ఆఖరుపేజీలో

## వధూవరులకు శుభవార్త

మీ ఆనందానికి మా అందమైన వస్త్రముల నలంకరించండి!

పలువిధములైన పట్టునూలురకాలు–సరసమైనధరలకు విక్రయించుచున్నాము

బెంగుళూరు - బెనారస్ - ఆరణి - కాంచీవరం - పట్టుచీరెలు - పరియారు - మధుర, కోయంబత్తూరు - వెంకటగిరి - నూలుచీరెలు - క్రేపు - జార్జెట్లు - లినన్‌సిల్కుచీరెలు వాలాదకాలు వాయిల్సు - జాకెట్టురకాలు సరసముగా విక్రయించు చున్నాము - పిల్లల చీరెలు - దోవతులు - వాయిల్సు - గ్లాస్కోరకాలు - షర్టింగులు - కోటింగులు తప్పుస్థర లేకు మానవ్వది సగపవని తెలుపుటకు సంతసించుచున్నాము.

— ఒకసారి దయచేయండి —

రాయవరపు శంకరయ్య & సన్సు

ట్రంకురోడ్డు — నెల్లూరు.

# జమీన్ రైతు

26—6—1953 :: శుక్రవారం
శ్రీ విజయ, జ్యేష్ఠ శుద్ధ చతుర్దశి

## డాక్టర్ ముఖర్జీ అస్తమయం

డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆకస్మిక మరణానికి కలతచెందని భారతీయ హృదయం వుండదు. రాజకీయ నిర్బంధంలో ఆయువులు బాయడం మరింత బాధాకరమైన విషయం. రాజకీయంగా పెక్కుమంది ఆయనతో ఏకీభవించలేము. కాని ఆజాద్ చెప్పినట్లు రాజకీయంగా ఆయనతోవున్న విభేదాలను మరణం తుడిచివేసింది. ఇక మనకు కనుపించేవి ఆదర్శప్రాయమైన ఆయన అపూర్వగుణాలు, మహోన్నతమైన ఆయన మూర్తియే!

శ్యాంప్రసాద్ తండ్రికి మించిన కొడుకుగా గణుతికెక్కాడు. విద్యార్థి దశలోనే ఆయన అసాధారణ ప్రతిభ లోకానికి వెల్లడయింది. విద్యావేత్తగా, పండితుడుగా, రాజకీయ నాయకుడుగా, పరిపాలకుడుగా కూడా ఆయన ప్రత్యేకతను చాటుకున్నాడు.

ఆయన ప్రజాస్వామ్యవాది. ప్రజాస్వామ్య విజయమే ఆయన లక్ష్యం. బెంగాల్ కార్యక్రమంలో ఆయన వెలిబుచ్చిన అభిప్రాయాలే ఇందుకు నిదర్శనం. కాని రాజకీయంగా కాందిశీక సమస్య, కాశ్మీర్ ప్రశ్నలాంటి వాటి విషయంలో నెహ్రూ ప్రభుత్వంతో శ్యాంప్రసాద్ ఏకీభవించలేక పోయాడు. అందువల్లనే నెహ్రూ లియాఖత్ ఒడంబడిక సమయంలో కేంద్రప్రభుత్వంనుండి ఆయన తప్పుకున్నాడు. అంతమాత్రాన కాందిశీకుల సమస్య విషయంలో నెహ్రూ అనుసరించిన విధానం సరైనది కాదని చెప్పలేము ఆ వివాదం అట్లా [illegible]. అట్లనే కాశ్మీర్ సమస్య విషయంలో కూడా శ్యాంప్రసాద్ అభిప్రాయాలు వేరు. వాటిని నిర్భయంగా, నిర్మొగమాటంగా బయటపెట్టగల ధీమా ఆయనలో వుండేవని అదే ఆయనలోని గొప్పదనం.

కాశ్మీర్‌లో ప్రజాపరిషత్ వుద్యమం విషయములోకూడా విభేదాలున్నాయి. పట్టింపులు పెరిగాయి. అది విస్తృతరూపం దాల్చింది. ఆ పరిస్థితులే శ్యాంప్రసాద్ అరెస్టుకు కారణమయ్యాయి. కాశ్మీర్ ప్రభుత్వంగాని, ఇండియాప్రభుత్వంగాని ఆవుద్యమం విషయంలో శ్యాంప్రసాద్‌లాంటి నాయకులతో సంప్రదింపులు జరిపి, సామరస్యంగా పరిష్కరించివుండవలసింది. కాని ఆ సామరస్య కృషికి పూనుకోకపోవడం దురదృష్టకరం.

శ్యాంప్రసాద్ పార్లమెంటరీ సాంప్రదాయాలు తెలిసిన గొప్పవ్యక్తి. పార్లమెంటులో వివిధ సమస్యలపై ఆయన నిర్భయ ప్రసంగాలు మనకు పరిచితమేగదా! శ్యాంప్రసాద్ మరణం ప్రభుత్వ వ్యతిరేక పార్టీలకు తీరనిలోటు.

శ్యాంప్రసాద్ మరణం భారతదేశంలో కాశ్మీర్ సమైక్యతను సుస్థిరం చేయుగాక, వారిఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించుగాక!

## ఇనాం రైతుల కొంపమునిగింది

### ఎస్టేట్లుకావని ట్రిబ్యూనల్ తీర్పులు

మాజీనీ(?) ట్రిబ్యూనలు చేర్మను ఎ. వి. కృష్ణారావు, వి. జగన్నాధాచారిగారలు నెల్లూరులో 22 తేదీనుండి 24 తేదీవరకు సమావేశమై విచారణలు జరిపారు. కోవూరు తాలూకా వెల్లాయిపాలెం యినాం ఎస్టేటు కాదని తీర్పుచెప్పిరి. అల్లే గంగవరంకూడా ఎస్టేటు కాదని తీర్పుచెప్పిరి.

దిత్తూరు(?) ట్రిబ్యూనల్ మాజీనీ(?) ట్రిబ్యూనల్ వీటి రెంటికి ఏ. వి. కృష్ణారావుగారే చేర్మనుగావుండి పరిష్కరించిన తీర్పులలో వెల్లాయిపాలెం, గంగవరం, మడితిప్పెల్లి(?), పోడలరపుపాడు, అక్కచెరువుపాడు, అనపల్లిపాడు, పోగిరెడ్డిపాలెం, పడుగుపాడు, చెన్నవరపుపాడు యివి ఇనాం ఎస్టేట్లు కాదని తీర్మానించిరి. వీటిలో కొన్ని సివిలు కోర్టులలో ఇనాం ఎస్టేటులని తీర్మానించినవికూడా వ్యతిరేకమైనవి.

ఎస్టేటు రద్దుచట్టు నిర్మాణమువల్ల ట్రిబ్యునల్సు తేలతా(?) పురుషులుంటారని, వీటిమీద అప్పీలు హైకోర్టుకివ్వవచ్చునని వ్యవహారం పెరిగిపోయి రైతులు నష్టపడుతారని భావించబడినది. నేడు అంతా అంధకారబంధురంగా మారిపోయింది. యిప్పటికి రెండు విధాలా రైతులు కోర్టులకెక్కవలసివచ్చినారు(?). యింతా చివరకు తేలిందేమిటంటే అనాదిగా రైతులు అనుభవిస్తుండిన భూమి జిరాయితీ హక్కు తొలగించబడింది. కొత్త చట్టాలు అధికారంలోకి వచ్చిన [illegible] దానమివ్వబడిన ఇనాందార్లకు, దానమివ్వబడిన వారికికూడా లేనిహక్కులు ఇనాందార్లకు సంక్రమింపబడినవి. ఇంతకంటె ఘోరమైన విషయం మరొకటుండబోదు. కాంగ్రెసు అభిప్రాయం రైతుప్రభుత్వం [illegible] వహించుండకూడదని. ఇతర రాష్ట్రప్రభుత్వాలు ఇనాం గ్రామాలుగాని జమీందారీలుగాని అన్ని రద్దు చేసివేశాయి. మనరాజధానిలోమాత్రం రైతుల ఖర్మ కాలిపోయింది. కాంగ్రెసు ఉద్దేశం మంటగలిసింది. రైతుల హక్కులు నిర్మూలమైనవి. ఇంకా విశాలంగా భూసంస్కరణలు పెట్టుచున్న యీరోజులలో [illegible] కోసం రావడం విచారకరం. ప్రభుత్వం వెంటనే [illegible] అర్డినెన్సు ద్వారానైనా రైతుల హక్కులు కాపాడకపోతే దేశం అల్లకల్లోలమైపోతుంది. భారత కాంగ్రెస్ యీవిషయమై శ్రద్ధవహించవలసియుంటుంది. [illegible] పలుకుబడిగలిగిన, ఇనాందార్లు ఒకప్రక్కను, నోరులేని అమాయకులగు రైతులు ఒకప్రక్కను పోరాడుచున్నపుడు రైతులు [illegible] సహజమేకదా! ఈ విషయంలో రంగాగారు, కృషిక్ లోక్ పార్టీ యీ [illegible] రైతులను రక్షించుగాక యని కోరుచున్నాము.

### పెళ్లికట్నం రూ 105 లు

నెల్లూరు శ్రీ అనం వెంకటరెడ్డిగారి కుమార్తె సౌభాగ్యవతి సరోజినికి, శ్రీ పున్నగాయల(?) రంగారెడ్డి బి. ఏ., బి. [illegible] అనం వెంకటరెడ్డిగారి కుమారుడు వెంకటసుబ్బారెడ్డిగారికీ, సౌభాగ్యవతి కొండా ప్రభావతిగారలకు 22 తేది [illegible]లో జరిగిన వివాహ సందర్భంలో వధూవరుల తరపున రూ 60 లు.

విడవలూరు శ్రీ గొట్టిముక్కల(?) వెంకట్రామిరెడ్డిగారి కుమార్తె సౌభాగ్యవతి వనజాక్షమ్మకు, గొరవరం వాస్తవ్యులు శ్రీ [illegible] వెంకటసుబ్బారెడ్డిగారలకు 24 తేది విడవలూరులో జరిగిన వివాహసమయంలో వధువు తరపున రూ 15 లు, వరుని తరపున రూ 10 లు, [illegible] రూ 25 లు.

పొట్లపూడి శ్రీ పుచ్చలపల్లి సుందరరామిరెడ్డిగారి కుమార్తె సౌభాగ్యవతి [illegible]. వసుంధరమ్మగారలకు 21 తేది పొట్లపూడిలో జరిగిన వివాహ సందర్భంలో రూ 10 లు.

నెల్లూరు శ్రీ [illegible] వెంకటనరసింహం గారి పుత్రికకు చిరంజీవి వెంకటేశ్వర్లుకు 24 తేది జరిగిన [illegible] సందర్భంలో రూ 10 లు.

'జమీన్ రైతు'కు విరాళాలిచ్చి సాయపడిన వారికి కృతజ్ఞులము. వధూవరులకు, తలిదండ్రులకు మా శుభాకాంక్షలు.

—నెల్లూరు వెంకట్రామానాయుడు.
మేనేజింగ్ ఎడిటరు.

★ ఆంధ్రదేశమంతటా నేడే విడుదల ★

వినోదావారి

# దేవదాసు

సావిత్రి - లలిత - నాగేశ్వరరావు
రంగారావు - సి. యస్. ఆర్.
పేకేటి నటించిన చిత్రం

దర్శకత్వం : వేదాంతం రాఘవయ్య.





శ్రీకృష్ణసినిమా – విజయనగరం అశోక్‌మహల్ – రాజమండ్రి మినర్వాటాకీస్ – మచిలీపట్నం ముబారక్‌టాకీసు – బళ్ళారి లక్ష్మీటాకీసు – విశాఖపట్నం
శ్రీ మారుతీ టాకీసు – భీమవరం రత్నా టాకీసు – తెనాలి పాండురంగ టాకీసు – యేలూరు సరస్వతి టాకీసు – కడప క్రౌన్ టాకీసు – కాకినాడ
శ్రీ లక్ష్మీ టాకీసు – విజయవాడ లక్ష్మీ పిక్చర్ పాలెస్ – గుంటూరు విక్టరీ టాకీసు – కర్నూలు శ్రీ శాంతం టాకీసు – అనంతపూరు

నెల్లూరు శేషమహల్లో దర్శించండి

# నెల్లూరు నుచ్చట్లు

• విమర్శకుడు •

## రాఘవయ్య రాజీనామా

వెన్నెలకంటి రాఘవయ్యగారు తమ జిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శిత్వానికి, రాష్ట్ర కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా యిచ్చినారు. కాని నాలుగణాల కాంగ్రెసు ప్రాథమిక సభ్యులుగా మాత్రం వుంటున్నారు. కాంగ్రెసు మితవాద సంస్థగా, ధనికుల సంస్థగా మారిపోతున్నదని ఆయన ఆవేదన. అందులో యదార్థము లేకుండా పోలేదు. కాంగ్రెసు ప్రజాసంస్థ అయినప్పుడు అందరూ దానిలో ప్రవేశించడానికి అవకాశమున్నప్పుడు అన్ని వర్గాలవారు ఆ సంస్థలో చేరి ప్రజాస్వామ్య పద్ధతుల ప్రకారం పదవులు ... అందులోనుంచి వెలుపలకు వస్తే ... ధనికవర్గాలే దానిలో వుంటవి. కావున రాఘవయ్యవంటివారు అందులోనుంచి ... వ్యక్తులుగాని, మాత్రం సంస్థగాని బలహీనమైపోతున్నది. ... బలవత్తరమైన, ఆధ్యాత్మికమైన, ... మన దేశాన్ని ... కాంగ్రెసు సంస్థనే బలపరచుకొని ... జవహర్‌లాల్ నెహ్రూ ... దేశాన్ని ... నడపడం అవసరం.

రాఘవయ్య కాంగ్రెసుకు రాజీనామాయిచ్చినందువల్ల యితర పార్టీలలో చేరతారనుకోవడం పొరపాటు. ఆయన యేపార్టీలో చేరటనిలేదు అని చెప్పాడు.

రాఘవయ్య యెంత గొప్పవాడైనా పార్టీ బలంలేనప్పుడు యేమీ కాలేడు. ... వారి రాజీనామాను ... పునరాలోచించుకోవడం మంచిది.

కాంగ్రెసు ప్రాథమిక సభ్యుడుగా వున్నందువల్ల అధికారపదవులలో ... మాత్రంచేత కాంగ్రెసులో ... యెందుకుండకూడదో!

ఒక తప్పుడుతనం:- రాఘవయ్య కాంగ్రెసు నుండి రాజీనామా యివ్వడంతోటే ... పార్టీలో చేర తారని ... 25—6—53న ... సభ ... ఆహ్వానించలేదు ... కాని ఆ సభతో తనకు సంబంధము లేదని ఆ సభకు తాను పోవడము లేదని ప్రకటిస్తున్నారు.

ఈలాటి మోసమునా ... రాజకీయం అనిపించుకుంటుందా?

మనలో మాట:- నెల్లూరుజిల్లా కాంగ్రెసు సంస్థ ... అధ్వాన్నంగా వున్నది. ... అందరూ ... పునరుజ్జీవింపజేసుకొని ...

• • •

## రెండు దివాలాలు

ఈ నెలలో యిద్దరు వ్యక్తులు దివాలాతీశారు. 1. పట్నం మీరాస్వామి. 2. అమ్మతలూరు నరసింహులుశెట్టి గారలు.

### పట్నం మీరాస్వామి

ఈయన మంచివారు. చాలకాలంగా గుడ్డల వ్యాపారం చేస్తూ ... వ్యాపారం చేస్తున్నారు. ... 6,7 ... వ్యాపారం ... వున్నారు.

... దని అంటున్నారు. తన కుటుంబాలకు ఖర్చులు పెరగడం ... వ్యాపారం ... కావడం ...

ఈ కుటుంబానికి రెండు మైకాగనులు, పుదరావారి పాలెంలో 80 ఎకరాల మాగాణి 22 ఎకరాల తోట, 14 కార్ఖానలు, ... 5 ఎకరాల మాగాణి ... 8 ... పెద్దమనుష్యులను ఒక సంఘంగా యేర్పరచి మీరాస్వామిగారి సోదరులు ... పంచాయితీ ...

### ముఖ్యులపేర్లు

1. శ్రీ దొడ్లా లక్ష్మీనరసారెడ్డి, 2. మానుబోలు సుబ్బరామిరెడ్డి 3. పెనుబోలు వెంకట్రామిరెడ్డి 4. ... 5. ... 6. ... వెంకటసుబ్బారెడ్డి 7. ... శెట్టి ...

... రూపాయలు ... చెల్లించవలసి వుంటుంది. ...

### అమ్మతలూరు నరసింహులుశెట్టి

ఈయన నెల్లూరులో ... వ్యాపారి. ... 107000 ... 3 ... 2 ... 16, 17 ... 0—12—0 ...

### పూటుకూరు కనకయ్య

... 45 ... 27 ... 4 ...

మోసం ... చేసినచో ... వున్నాడు.

సైనికంగానే పట్నం మీరాస్వామిగారి దివాలా ... యెంత బాగుండునో!

• • •

## జిల్లాబోర్డు మీటింగు

27—6—53 తేది సా॥ 3 గంటలకు జిల్లా బోర్డు మీటింగు జరుగును. యిదే కడపటి మీటింగు. 1 వ తేదీ బోర్డు స్పెషల్ ఆఫీసరు స్వాధీనమగును.

వెంటనే తిరుగ ఎన్నికలొస్తాయనే కారణముతో వ్యతిరేక పక్షంవారు ఆందోళనచేస్తే సంవత్సరంపాటు బోర్డు స్పెషల్ ఆఫీసరు స్వాధీనంలోవుంటున్నది. "అయ్యవారిని చేయబోతే కోతి అయింది" అన్నట్లయింది మనకిధ.

• • •

## సహాయ నాటకం

మదరాసులో తెలుగు పాఠాలు చెప్పడం మానేసినతర్వాత ఢిల్లీవాకటలో ... తెలుగు హైస్కూలు స్థాపించారు. దాని సహాయార్థం చెన్నపురి ఆంధ్రకళామండలివారు ... 28-6-53 తేది రాత్రి నెల్లూరు పురమందిరాన ప్రదర్శిస్తున్నారు. శ్రీమతి సి. కృష్ణవేణి, టి. రఘునాథరెడ్డి యిత్యాది సినిమా నటీనటులు యిందు పాల్గొంటున్నారు. ... మాతృభాషాభిమానాన్ని చూపి ప్రోత్సహించుదురుగాక.

• • •

## ప్రమాదాలు

ఈ నెల 22 తేది నెల్లూరునుంచి వెంకటగిరికి పోయే ... బస్సు క్రింద ... 9 సం॥ల బాలిక పడి మరణించినది.

22 తేది రాత్రి 10 గం॥లకు ... 11 సం॥ల బాలుడు ... M. D. K. 1479 బస్సుక్రింద పడి మరణించాడు. ... తన చేత ... మరణించాడు. ... సోదరులు ... ఎంతఘోరం!

• • •

## టౌను చోరీలు

పెద్దాసుపత్రిలో నివాసిత ... ...

... గారింటికి కన్నంవేసి డబ్బు నగలు వస్త్రాలు రెండువేలదాకా అపహరించారు. ఇంతా ఆయన కుమార్తె సొమ్మంట ... రావుగారు పెద్దాసుపత్రిలో ... పోలీసు ... యెంత దగ్గరోనన్న ... ధనవంతులు!

• • •

## అధికారవర్గం

మునుపు కలెక్టరుగా వుండిపోయిన ... మీద పెట్టబడిన కేసు ట్రిబ్యూనల్ ... దర్యాప్తు ... జరుగుతున్నదట.

మిన్నా వెంకటపతులం కేసు, ... ఇంకా ... జరుగుతున్నది.

• • •

... కేసు ... నరసింహారావుగారిని ... మార్చినారట.

"... బిడ్డా ..."

● గారవ 8.వ ...


## నాటకాలకు
## స్టేజి మైకుతో ఏర్పాట్లు
## చేయబడును

* * * *

యం. కుప్పుస్వామి,
ఎ. ఐ. యస్. రేడియోసర్వీస్,
ట్రంకురోడ్డు – నెల్లూరు.



## లారి అమ్మబడును

కొత్త టైర్లు - కొత్త బ్యాటరి ... పర్మిటు గల గుడ్ కండిషన్‌లో యున్న లారి అమ్మబడును

K. VENKUREDDY.
Buchyreddypalem,
NELLORE (Dt.,)


## బ్రాహ్మణకాక పంచాయతీ కోర్టులో

సివిలు నె 12/1952 రు

వేలమూరి చిన్నరాంరెడ్డి ... —వాది.
తేరు యలమందనగారాలు —ప్రతివాద్లు.

వాదికేసుకిగాను ప్రతివాద్లు 30—7—49 తేదీన వారియిద్దరు యిచ్చిన ప్రామిసరి నోటుసులబట్టి రు 40—7—0 లకు దావా తెచ్చియున్నారు. ప్రతివాదులకు నోటీసు నిమిత్తం 4—7—1953 తేది సా॥ 4 గం॥లకు వాయిదా వేయబడియున్నది.

—వందేరు వరదారెడ్డి - ప్రెసిడెంటు.


# పెళ్లికార్యాలలో
# కార్యనిర్వాహకులు

విశ్రాంతిలేకుండా – మూలమూలలకు
వెళ్లి తిరిగితిరిగి – అన్నీ కొత్తరకాలనే

బెంగుళూరు – బెనారసు – కలకత్తా – కోయంబుత్తూరు
సిల్కుచీరలు – నేతరకాలు – మిల్లురకాలు.
ముఖ్యంగా పెళ్ళిరకాలు తెచ్చారు.

## లక్ష్మీ స్టోర్సు

చిన్నబజారు — నెల్లూరు.

# డాక్టర్ శ్యాంప్రసాద్ జీవితవిశేషాలు

(మొదటి పేజీ తరువాయి)

...విలాసా హెచ్చింది. మధ్యాహ్నం నుంచి నర్సింగ్ హోమ్‌కు ముఖర్జీని చేర్చారు. అప్పుడు డాక్టర్లు పరీక్షచేసి గుండెజబ్బని నిర్ణయించారు. అవసరమైన చికిత్స చేయగా తగ్గిపోయింది. సాయంత్రం 7-30 గంటలకు ఆయన స్వాస్థ్యంలో తేలికపడ్డారు, జిల్లామాజిస్ట్రేటు ఆయనను దర్శించవచ్చారు. వారితో తనకేమి నయమైనట్లు చెప్పి మాట్లాడినారట. రాత్రి 11 గంటలనుండి 2-30 గంటలవరకు ఆరాటం, గుండెనొప్పితో బాధపడుచుండినారట. ప్రాణవాయువు, గ్లూకోజు యింజెక్షన్లు యిస్తూనే వుండినారట. తెల్లవారుజాము 3-40 గంటలకు గుండె ఆగి చనిపోయారు.

డాక్టర్ శ్యామప్రసాద్ కుటుంబసభ్యుల అభిమతానుసారం కాశ్మీర్ ప్రభుత్వం శ్యామప్రసాద్ శవాన్ని భారతవైమానికదళ విమానంలో కలకత్తాకు 23 తేదిన పంపింది. 23, 24 తేదీలు రెండురోజులు వాణిజ్యసంస్థల కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు మూసివేశారు. దేశంలో దాదాపు అన్ని ప్రాంతాలలోను హర్తాళ్, స్మారకసభలు జరిగాయి.

24 వ తేది ఉదయం 11 గంటలనుండి శ్యామ్ ప్రసాద్ భౌతికదేహం ఊరేగింపు ప్రారంభమైంది. శ్యామ్‌ప్రసాద్ భౌతికదేహాన్ని ఊరేగింపుకు ఇరుప్రక్కల కోలాదిజనం నిలబడి తిలకించారు. శ్యామప్రసాద్ భౌతికదేహాన్ని చిత్తరంజన్ దాస్, శరత్చంద్రబోస్ శ్మశానవాటికల ప్రక్కనే అంత్యక్రియలు జరిగాయి. కలకత్తాలో కన్నీరుకార్చనివారులేరు.

డాక్టర్ శ్యాంప్రసాద్ ఆకస్మికమరణానికి తమసంతాపాన్ని తెలుపుతూ దేశం నలుమూలల నుండి రాష్ట్రపతిమొదలు వివిధపక్షాల రాజకీయనాయకులు, ప్రభుత్వాధికారులు, విద్యావేత్తలు, శాస్త్రజ్ఞులు, పార్లమెంటు శాసనసభలసభ్యులు, పలువురు ప్రముఖులు ప్రకటనలు చేసారు.

శ్యాంప్రసాద్ మరణం మనజాతికి నష్టం. పార్లమెంటులో 130 మంది సభ్యులు ప్రతిపక్షంలో వున్నా, వారిలో ఒక్క శ్యామప్రసాద్‌కే ప్రతిపక్షనేత '[illegible]' సంభవించింది. అంతేకాదు ప్రజాసభలో ఆయనతో జరిగిన పోరాటాల్లో అనేకసార్లు నెహ్రూగారు ఓడిపోవడం జరిగింది. ప్రతిపక్షంలో డాక్టర్ ముఖర్జీ లేకపోవడం ఢిల్లీ పార్లమెంటరీ జీవితానికి కాంతివిహీనత, చేవ తగ్గిపోయిందనే చెప్పాలి. ముఖర్జీ స్థానాన్ని ఎవ్వరూ భర్తీచేయలేరు. ఆయన రాజకీయాలెట్లున్నా, ఆయన బలియైన ఆశయం మాత్రం మంచిదే. ఆశయాన్ని గ్రహించినందుకు మనం శ్రద్ధాంజలి ఘటించాల్సియుంది.

## జీవిత విశేషాలు

డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ 1901 జూలైలో జన్మించారు. ప్రఖ్యాత బెంగాల్ విద్యావేత్త సర్. అశుతోష్ ముఖర్జీ పుత్రుడు. భవానీపూర్ మిత్రా విద్యాసంస్థలోనూ, కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీలోనూ, లండన్ విశ్వవిద్యాలయంలోనూ డాక్టర్ ముఖర్జీ విద్యనభ్యసించారు. ఇంటర్మీడియట్ నుండి యం. ఏ. వరకు అన్ని పరీక్షలలోను ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ, ఆయన చదివిన ప్రతిగ్రంథానికి వారి తండ్రి నోట్సు వ్రాయించేవాడట. ఆ విధంగా వ్రాసిన నోట్సు పుస్తకాలే నేడు కొన్నివందల గ్రంథాలలో తన స్వగృహంలో అమర్చబడి యున్నాయి.

### విద్యావేత్త

డాక్టర్ ముఖర్జీ కొంతకాలం కలకత్తా హైకోర్టులో అడ్వొకేటుగా ప్రాక్టీసుచేసారు. 1934-38 మధ్య కలకత్తా విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్‌గా పనిచేసారు. 1929 లో బెంగాలు లెజిస్లేటివ్ కౌన్సిలుకు ఎన్నుకోబడి 1937 వరకు కౌన్సిలు సభ్యుడుగా వున్నప్పటికి ఏ కొద్దికాలాన్ని మాత్రమే రాజకీయపార్లమెంటరీ జీవితానికి తనకాలాన్ని వినియోగించేవాడు. కాని ఎక్కువకాలాన్ని విశ్వవిద్యాలయ వ్యవహారాలకే వినియోగించుచూ వుండేవారు.

### రాజకీయ జీవితం

1941-42లో ముస్లింలీగుకు చెందిన ఫజలుల్ హక్ మంత్రివర్గంలో ఆర్థికశాఖామంత్రిగా పనిచేశాడు. చాల సంవత్సరాలు హిందూ మహాసభలో వుండి, ఒకసారి దానికి అధ్యక్షుడుగాకూడా ఎన్నుకోబడ్డాడు. 1947 సంవత్సరంలో భారత రాజ్యాంగ సభ సభ్యుడుగా ఎన్నుకోబడ్డారు.

### యూనియన్ మంత్రిగా

1947 లో మొట్టమొదటిసారి ఏర్పడిన నెహ్రూ మంత్రివర్గంలో డాక్టర్ శ్యామప్రసాదముఖర్జీ సభ్యుడుగా తీసికోబడ్డారు. పరిశ్రమలశాఖ మంత్రిగా పనిచేసి మన్ననల పొందారు. గాంధీజీ హత్యానంతరం హిందూ మహాసభకు రాజీనామాయిచ్చి కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సభ్యుడయ్యాడు. ఆ తరువాత, నెహ్రూ - లియాకతాలీ ఒడంబడికకు నిరసనగా యూనియను మంత్రివర్గాన్నుండి రాజీనామాచేసారు.

### జనసంఘ నాయకుడు

మంత్రివర్గాన్నుండి రాజీనామా యిచ్చిన తర్వాత భారతీయ జనసంఘం స్థాపించారు. గత ఎన్నికల్లో ముఖర్జీతో పాటు ముగ్గురు జనసంఘ అభ్యర్థులు పార్లమెంటుకు ఎన్నుకోబడ్డారు. పార్లమెంటులో హిందూమహాసభ, రామరాజ్యపరిషత్, అకాలీదళం, తమిళనాడు టాయిలర్స్ పార్టీ, కామన్‌వీల్ పార్టీ, మరి కొంతమంది స్వతంత్రులతో నేషనల్ డెమొక్రటిక్ గ్రూపును స్థాపించి దానికి నాయకత్వం వహించారు. పార్లమెంటులో డాక్టరు ముఖర్జీ గొప్ప వక్తగా ప్రసిద్ధికెక్కారు.

ఇటీవలనే నిషేధాన్ని ధిక్కరించి కాశ్మీరు ప్రవేశించి అక్కడ అరెస్టుచేయబడి డిటెన్షన్లో వున్నారు. కాశ్మీర్ పరిషత్ వుద్యమానికి డా॥ ముఖర్జీ ఎక్కువ ప్రోత్సాహమిచ్చారు. ముఖర్జీ రాజకీయాలంకన్సర్వేటివ్‌గా వుండినా, వారితో ఆశయాలు ఏకీభవించకపోయినా, దేశానికి ఆయనచేసిన సేవలను వారి వంటివారి ప్రతిభను, వారి మహోన్నతగుణాలను పొగడ మెచ్చుకోని వారుండరు.

డాక్టరు శ్యామప్రసాద్ ముఖర్జీకి యిద్దరు కుమార్తెలు, యిద్దరు కొడుకులు వున్నారు. భార్య 20 సంవత్సరాలక్రిందట చనిపోయింది. పెద్దన్న రామప్రసాద్ ముఖర్జీ హైకోర్టుజడ్జీ.

డాక్టర్ ముఖర్జీమరణం అల్పమృత్యువనే చెప్పాలి. 52 సంవత్సరాల జీవితం యింతేనా!

## ఆంధ్రరాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

తీర్మానించినది ప్రజాపార్టీ. అయినా రాజీనామా యివ్వవలసివచ్చేటట్టు లేదు. విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ ప్రజాసోషలిస్టుపార్టీకి చెందిన నాయకుణ్ణి ఎన్నుకోమని కూడా సూచించింది.

కాశ్యానీకోత్సవంలో, ఏక్ పాత్యులాంటి జీకి యిలాంటివెన్నో ఇకనే కలుగగలవితలయింతే గదా! యింకేమి చలపతిరావుగారు పార్టీమాట వింటారా? పార్టీ చలపతిరావుగారికి లొంగుతుందో లేదో చూడవలసివుంది.




Edited, Printed and Published by N. Sree Rama Murthy, at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari St., Nellore.